క్లుప్తంగా...



ఫ్లాగ్‌మార్చ్‌లో డీసీపీ సునీల్‌దత్

ఎన్నికల నిర్వహణకు పటిష్ట భద్రత ఏర్పాట్లు

● ఈస్ట్‌జోన్ డీసీపీ సునీల్‌దత్

చిలకలగూడ : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేపట్టామని ఈస్ట్ జోన్ డీసీపీ సునీల్‌దత్ తెలిపారు. చిలకలగూడ ఠాణా పరిధిలో ఆదివారం నిర్వహించిన సాయుధ కవాతు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నగర కొత్వాల్ సందీప్ శాండిల్యా ఆదేశాల మేరకు శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా ఈస్ట్‌జోన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు వివరించారు. సీతాఫల్‌మండి చౌరస్తాలో ప్రారంభమైన సాయుధ కవాతు నామాలగుండు, వారాసిగూడ చౌరస్తా, కౌసర్ మసీదు మీదుగా కొనసాగింది. కార్యక్రమంలో ఈస్ట్‌జోన్ అడిషనల్ డీసీపీ పృథ్వీధర్ రావు, చిలకలగూడ ఏసీపీ జైపాల్‌రెడ్డి, చిలకలగూడ, వారాసిగూడ సీఐలు మట్టంరాజు, శంకర్, డీఐలు శ్రీశైలంనాయక్, ప్రభాకర్, ఎస్‌ఐలు జ్ఞానేశ్వర్, బాలరాజు, కిషోర్, సబిత, సుధాకర్, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



కవాతు నిర్వహిస్తున్న సాయుధ బలగాలు

ఆర్థిక సాయం అందజేత



ఆర్థిక సాయం అందజేస్తున్న అసోసియేషన్ నేతలు

లాలాపేట: తార్నాకకు చెందిన వై. కుమార్ గత 30 ఏళ్ల నుంచి పత్రికా పంపిణీ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల అతను అనారోగ్యంతో మంచానికే పరిమితమయ్యాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రింట్ మీడియా డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్ని జిల్లాల నుంచి ఏజెంట్ల ద్వారా విరాళాలను సేకరించగా వచ్చిన రూ 63,470 నగదును ఆదివారం కుమార్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు వనమాల సత్యం మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా పత్రికా పంపిణీ రంగంపై ఆధారపడి ఉన్న వారికి ఎలాంటి ఆపద వచ్చినా అసోసియేషన్ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, చంద్రశేఖర్, శంకర్, గణేష్, శ్రీనివాస్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ మాదిగల జన్మహక్కు



మాట్లాడుతున్న ఉపేందర్

బౌద్ధనగర్: ఎస్సీ వర్గీకరణ మాదిగల జన్మ హక్కు అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ అన్నారు. ఆదివారం పార్శిగుట్టలోని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో ఎంఎస్పీ ఇన్‌చార్జి డప్పు మల్లికార్జున్ నేతృత్వంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నవంబర్ 18న పరేడ్ గ్రౌండ్‌లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభ విజయవంతం కోసం ఈ నెల 31 బన్సీలాల్‌పేట్‌లోని సీసీనగర్‌లో హైదరాబాద్ జిల్లా మాదిగల విశ్వరూప సన్నాహక సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. శివ ప్రసాద్, మహేష్, రమేష్, రాజలింగం, విక్కీ, నవీన్, సాయి కుమార్, రాజశేఖర్, దశరథ్ పాల్గొన్నారు.

ఎర్రగడ్డ రైతుబజార్‌లో కూరగాయల ధరలు

సనత్‌నగర్: టమాటా రూ.21, నల్లవంకాయ 23, పొడుగు వంకాయ 23, బెండకాయ 35, పచ్చిమిర్చి 40, బజ్జీమిర్చి 45, క్యాప్సికమ్ 45, పచ్చకాకర 26, పందిరి బీర 35, క్యాబేజీ 16, క్యారెట్ 37, దొండ 18, గుండుబీన్స్ 75, గింజ చిక్కుడు 55, గోకరకాయ 28, కీర 25, దోసకాయ 13, బీట్‌రూట్ 25, ఉల్లిగడ్డ 55, ఆలుగడ్డ 22, చామగడ్డ 38, మొరంగడ్డ 23, కందగడ్డ 45, సొరకాయ 11, పొట్లకాయ 13, మునగకాయ 3–4, ముల్లంగి 4–6. ఈ ధరలు సోమవారం ఉ. 9 గంటల వరకు ఉంటాయి.



● ఉద్యమాలకు మారుపేరు
● ఎన్నికల ఫలితాల్లో మార్పు తేనున్న ఈ ప్రాంతం ఓటర్లు
● నాయకులు మారినా తీరని సమస్యలు
● ఎవరివైపు మొగ్గు చూపుతారనేది ప్రశ్నార్థకం

కార్మికుల అడ్డాగుట్ట

అడ్డగుట్ట: అదో ఎత్తైన గుట్ట.. ఒకప్పుడు గుడిసెలు తప్ప ఇళ్లు కనబడని ప్రాంతం అది. ఆ ప్రాంతానికి నలభై ఏళ్ల చరిత్ర ఉంది. రెక్కాడితే కానీ.. డొక్కాడని నిరుపేదలు ఎంతో మంది అక్కడ నివాసముంటారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు రెండు కిలో మీటర్ల దూరంలో ఉన్న అడ్డగుట్ట ఇది. నలభై ఏళ్ల క్రితం గుట్ట ప్రాంతమైన అడ్డగుట్టలో వేల మంది గుడిసెలు వేసుకొని చేతికి దొరికిన పని చేసుకుంటూ జీవనం సాగిస్తుండేవారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వలసొచ్చిన వాళ్లు అధికంగా ఇక్కడే నివాసముంటున్నారు. అలాంటి అడ్డగుట్టకు ఎన్నికల సమయంలో ప్రాధాన్యం సంతరించుకుంటోంది. ప్రతీసారి ఎన్నికల్లో ఈ ప్రాంతం ఓట్లే గెలుపోటములను మారుస్తాయి. రాజకీయ నాయకులు కూడా ఎన్నికల సమయంలో ఈ ప్రాంతంపైనే దృష్టి సారిస్తుంటారు.



ఇబ్బందుల మధ్య బతుకులు కొనసాగిస్తున్న సమయంలో ఓ సమస్య ఎదురైంది. ఆ గుట్టల స్థలం తమదేనని ఓ బడా బాబు కోర్టులో కేసు వేయడంతో నిరుపేదలైన గుడిసెవాసులు తమ గూడు కోల్పోతారేమోనని ఆందోళన చెందారు. అడ్డగుట్ట వ్యవస్థాపన కోసం జీఎం. అంజయ్య, ఎస్. యాదగిరి, నేత శంకర్, అభిమన్యు వంటి ఎంతో మంది పోరాటాలు చేశారు. ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు చేసి అడ్డగుట్టను స్థాపించుకున్నారు.

నాడు అడ్డుగుట్ట..నేడు అట్టగుట్ట

గతంలో ఈ ప్రాంతం పూర్తిగా గుట్టలుగా ఉండేది. సికింద్రాబాద్ నుంచి మల్కాజ్‌గిరి వెళ్లాలంటే ఈ గుట్టల ప్రాంతం అడ్డుగా ఉండేది. రెండు ప్రాంతాలకు రాకపోకలకు అడ్డుగా ఉన్న ఈ గుట్టల ప్రాంతాన్ని అడ్డుగుట్ట అని పిలిచేవారు. రానురాను ఈ ప్రాంతం పేరు అడ్డగుట్టగా మారింది. వివిధ జిల్లాల నుంచి ఉపాధి కోసం వలసొచ్చిన ప్రజలంతా ఆ ప్రాంతంలో గుడిసెలు వేసుకుని ఉండేవారు. ఆకలి మంటలకు పస్తులున్న రోజులవి, కష్టాలకు తోడు ఆర్థికపరమైన

వ్యవస్థాపకుల పాత్ర కీలకం

అడ్డగుట్ట వ్యవస్థాపన కోసం ఎంతో కృషి చేసిన వ్యవస్థాపకుల పాత్ర కూడా ఈ ఎన్నికల్లో కీలకంగా మారనుంది. గుడిసెల్లో నిరుపేద బతుకులు సాగిస్తున్న ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇప్పించి వారిని ఆదుకున్న వ్యవస్థాపకుల మాటవైపే ప్రజలు మొగ్గు చూపిస్తారని మాటలు వినిపిస్తున్నాయి. ఏదేమైనప్పటికీ ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో సికింద్రాబాద్‌కు గుండెకాయలాంటి అడ్డగుట్ట ప్రజల ఓట్లు ఎంతో కీల కంగా మారనున్నాయి.

మరోపేరు జీఎం అంజయ్య నగర్..

నలభై ఏళ్ల చరిత్రలో భూకబ్జాదారుల గుండెల్లో నిద్రపోయిన ప్రముఖ న్యాయవాది జీఎం. అంజయ్య. అడ్డగుట్టను కాపాడుకునేందుకు నడుం బిగించిన కామ్రేడ్లు, అడ్డగుట్ట వాసులపై పోలీసులు కేసులు పెడితే జీఎం అంజయ్య ఉచితంగా కేసులు వాదించి వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంచాడు. పేద ప్రజలకు తోడుగా నిలుస్తూ వారి శ్రేయస్సే లక్ష్యంగా ముందుకు సాగారు. అడ్డగుట్టకు ఊపిరి పోసిన అంజయ్య సార్..పేరు చెబితే తెలియని వాళ్లు ఉండరు. అడ్డగుట్ట వ్యవస్థాపన కోసం అలుపెరగని కృషి చేసిన అంజయ్య పేరు అడ్డగుట్టకు మరో పేరు అని అన్నారు. అప్పటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్. రాజశేఖర్ రెడ్డి అడ్డగుట్టకు జీఎం అంజయ్య నగర్‌గా నామకరణం చేశారు. అప్పటి నుంచి అడ్డగుట్టగా, జీఎం అంజయ్య నగర్‌గా ఈ ప్రాంతం పిలవబడుతుంది.

భిన్నమైన ప్రాంతంగా...

వివిధ రాష్ట్రాలు, జిల్లాల నుంచి జనాలు తండోపతండాలుగా వచ్చి నివాసముంటున్నారు. తద్వారా ప్రతీ ఎన్నికల్లో ఈ ప్రాంత ప్రజలు ఓట్లు కీలకంగా నిలుస్తున్నాయి. మామూలుగా భౌగోళిక ప్రగతి సాధించినప్పటికీ మౌలిక సదుపాయాల విషయానికి వస్తే అడ్డగుట్ట అంతంత మాత్రంగానే ఉంది. కేవలం ఎన్నికల సమయంలోనే నాయకులు వస్తున్నారు.పోతున్నారు.. కాని ఇతర సమయాల్లో మా వంక కూడా చూడడంలేదని ఇక్కడి వాసులు వాపోతున్నారు. సికింద్రాబాద్ అసెంబ్లీ మొత్తంలో అడ్డగుట్ట డివిజన్‌లో అత్యధిక ఓట్ల మెజారిటీ సాధించిన వారే సికింద్రాబాద్ ఎమ్మెల్యేగా గెలుస్తారనేది అందరికీ తెలిసిన సత్యం. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో అడ్డగుట్ట మునుపటికంటే మరింత కీల కం కానుంది. ప్రజలు ఎటువైపు మొగ్గు చూపుతారో వేచి చూడాల్సిందే.

డివిజన్	జనాబా	ఓటర్లు	పురుషులు	స్త్రీలు
అడ్డగుట్ట	2లక్షలు(సుమారు)	48000(సుమారు)	52 శాతం	48 శాతం

చంద్రబాబునగర్‌లో కొత్తగా పోలింగ్ బూత్

లాలాపేట: తార్నాక డివిజన్ చంద్రబాబునగర్‌లోని బస్తీలో దాదాపు 30 ఏళ్ల తర్వాత స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కొత్తగా 85 నెంబర్ పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చేశారు. ఈ బూత్‌లో చంద్రబాబునగర్‌తో పాటు శ్రీపురి కాలనీ, కొంత లక్ష్మీ నగర్, కొంత ఇందిరానగర్‌కు చెందిన దాదాపుగా 1289 మంది ఓటర్లు ఉన్నారు. శ్రీప్రతిసారి ఓటింగ్‌లో ఈ ప్రాంతాల నుంచి ప్రతి ఎన్నికల్లో 80 శాతం పోలింగ్ అవుతుంది. అయితే ఇంత కాలం ఈ ప్రాంత వాసులు ఎన్నికల్లో ఓటు వేయడానికి లాలాపేట గడి స్కూల్, గర్ల్స్ హైస్కూల్, లక్ష్మీనగర్‌లోని శ్రీదుర్గా హైస్కూల్, ఆర్యనగర్‌లోని స్కూల్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లలో ఓటేసేవారు. ఈసారి ఇదే ప్రాంతంలో ఓటు హక్కు వినియోగించుకునేలా ఎన్నికల అధికారులు పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడంపై చంద్రబాబునగర్ వ్యవస్థాపకులు కోళ్ల వెంకటేష్ యాదవ్, మల్లారపు ప్రభాకర్ హర్షం వ్యక్తం చేస్తున్నారు.



ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన 85 వ నెంబర్ పోలింగ్ బూత్ ఇదే

తార్నాక మున్సిపల్ డివిజన్‌లో మొత్తం ఓటర్లు 62877 ఓట్లు ఉండగా పురుషులు 31856, స్త్రీలు 31016, ఇతరులు 5 మంది ఉన్నారు. వీరందరి కోసం 58 పోలింగ్ బూత్‌లను ఎన్నికల అధికారులు ఏర్పాటు చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ పాఠశాల భవనాన్ని ఇటీవలే ఎన్నికల అధికారులు పరిశీలించారు.

గెలుపు ఖాయం.. మెజార్టీపైనే గురి

పద్మారావుగౌడ్

చిలకలగూడ : సికింద్రాబాద్‌లో గెలుపు ఖాయమైందని, అత్యధిక మెజార్టీ సాధనే తమ లక్ష్యమని బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్ ధీమా వ్యక్తం చేశారు. మెట్టుగూడ డివిజన్‌లో స్కైలాబ్ ఏరియా, ఓల్డ్‌మెట్టుగూడ, పోచమ్మ, అయ్యప్ప ఆలయ ప్రాంతాలు, ఆలుగడ్డబావి, గోవిందపురం తదితర ప్రాంతాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బహ్మారథం పడుతున్నారని, సికింద్రాబాద్‌లో హాట్రిక్ గెలుపు ఖాయమన్నారు. సికింద్రాబాద్‌ను అన్ని రంగాల్లోను అభివృద్ధి చేసిన ఘనత తమకే దక్కుతుందన్నారు. ఆయా ప్రాంతాల ప్రజలు, మహిళలు బీఆర్ఎస్‌లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మహిళలు దిష్టి



పద్మారావుకు హారతిపట్టి స్వాగతం పలుకుతున్న చిన్నారి

తీసి, హారతులు పట్టి పద్మారావుకు స్వాగతం పలికారు. ప్రచారంలో డిప్యూటీ మేయర్ శ్రీలతాశోభన్ రెడ్డి, కార్పొరేటర్లు సునీత, హేమ, శైలజ, ప్రసన్న లక్ష్మీ, కార్మిక విభాగ అధ్యక్షుడు మోతే శోభన్‌రెడ్డి, నాయకులు కిషోర్‌కుమార్, కిరణ్, రామేశ్వర్‌గౌడ్, త్రినేత్ర, కరాటే రాజు, కందినారాయణ, లింగాని శ్రీనివాస్, కృష్ణ పాల్గొన్నారు.

జంగ్ తెలంగాణ 2023

కంటోన్మెంట్ అభ్యర్థిని మార్చండి

రసూల్‌పురా: పార్టీ నిర్వహించిన సర్వే ప్రకారం టికెట్ కేటాయిస్తామని గతంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రకటించారని ఆ పద్ధతిన కాకుండా కంటోన్మెంట్ అభ్యర్థిగా వెన్నెలకు టికెట్ ఇచ్చారని పలువురు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం తిరుమలగిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు నాగేష్ యాదవ్ మాట్లాడారు. ప్రజల్లో ఆదరణ ఉన్న జీవకన్‌కు కాకుండా పార్టీకి సంబంధం లేని, పార్టీలో చేరని వారికి టికెట్ కేటాయించారని పార్టీ అధిష్టానం పునరాలోచించి అభ్యర్థిని మార్చాలని డిమాండ్ చేశారు. జీవకన్‌కు



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

అభ్యర్థిగా ప్రకటిస్తే భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. వార్డు సీనియర్ నాయకులు రేమాండ్ మాట్లాడుతూ.. కంటోన్మెంట్‌లో కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా ఉందని సరైన అభ్యర్థిని ప్రకటిస్తే గెలుస్తామన్నారు. ఈ సమావేశంలో పాస్టర్ అమితాబ్, బాబురావు, సాల్మన్, అముల వ్యాలీస్, లారీస్ మూర్తి, విజయ్ కన్నన్, శర్వానన్ పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి పెద్దపీట



ప్రచారంలో పాల్గొన్న లాస్య నందిత

రాంగోపాల్‌పేట్: కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం రెజిమెంటల్ బజార్ పరిసర బస్తీల్లో పర్యటించారు. ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాల్సిందిగా అభ్యర్థించారు. సీఎం కేసీఆర్ ప్రజా మేనిఫెస్టోను ప్రకటించిన అనంతరం వార్ వన్‌సైడ్‌గా మారిందని ఈ సందర్భంగా లాస్య నందిత అన్నారు. మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న సర్కార్‌కు నారీ లోకమంతా మద్దతుగా నిలుస్తోందన్నారు. రూ.400లకే గ్యాస్ సిలిండర్ ఇస్తామంటున్న సీఎం కేసీఆర్‌కే జనమంతా సంపూర్ణ మద్దతు పలుకుతున్నారన్నారు. ఆకుల రూప, హరి, నర్సింహా ముదిరాజ్, నివేదిత పాల్గొన్నారు.

స్వతంత్ర అభ్యర్థిగా శ్రీగణేష్?

రసూల్‌పురా: కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా శ్రీ గణేష్ పోటీ చేయనున్నట్లు ప్రచారం కొనసాగుతోంది. నేడో రేపో తమ అనుచరులతో సమావేశమై కీలక నిర్ణయం ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. గత రెండు రోజుల నుంచి నియోజకవర్గంలోని అన్ని వార్డుల్లో ఉన్న తమ ముఖ్య అనుచరులకు శ్రీగణేష్ ఫోన్‌చేసి ప్రజాభిమానం ఉన్న తను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తే ఏ విధంగా ఉంటుందని అభిప్రాయాన్ని సేకరిస్తున్నారు. బీఆర్ఎస్‌లో కొనసాగుతూ తన పేరు మీద ఫౌండేషన్ స్థాపించి గత నాలుగేళ్లుగా వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టిన శ్రీగణేష్ బీఆర్ఎస్ టికెట్ ఆశించారు. లాస్యనందితను అభ్యర్థిగా ప్రకటించడంతో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా మొండిచేయి చూపడంతో స్వతంత్ర అభ్యర్థిగా రంగంలోకి దిగనున్నట్లు తెలుస్తోంది.



సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయం



ప్రచారంలో పాల్గొన్న ఆదం సంతోష్‌కుమార్

చిలకలగూడ: సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని, ప్రజావ్యతిరేక విధానాలు అవలంబించిన బీఆర్ఎస్‌ను చిత్తుగా ఓడించేందుకు ప్రజలంతా ఎదురుచూస్తున్నారని ఆ పార్టీ అభ్యర్థి ఆదం సంతోష్‌కుమార్ అన్నారు. సీతాఫల్‌మండి డివిజన్ టీఆర్‌టీ క్వార్టర్స్, బీదలబస్తీ, ఇందిరానగర్ తదితర ప్రాంతాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సికింద్రాబాద్‌లో హస్తం హవా కొనసాగుతోందని, ప్రజల మద్దతుతో అఖండ మెజార్టీతో విజయం సాధించి కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తెస్తామన్నారు. ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కిన పద్మారావుకు ప్రజలు సరైన రీతిలో బుద్ధి చెబుతారని అన్నారు. పదివేల డబుల్ బెడ్రూమ్, అడ్డగుట్ట, మాణికేశ్వరీ నగర్‌లో ప్రభుత్వ దవాఖానాల ఏర్పాటు ఏమైందని ప్రశ్నించారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టకుండా సీతాఫల్‌మండి ప్రభుత్వ పాఠశాలను రాత్రికి రాత్రే కూల్చి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చేపూరి వెంకటేశ్వరరావు, కృష్ణకుమార్‌గౌడ్, షకీల్‌ఖాన్, వహిదుద్దీన్, విద్యాసాగర్, వివేక్, రాజేశ్వర్, సందీప్‌రాజ్, అనీల్, జయరాజ్, గుంటి కృష్ణ, దాము పాల్గొన్నారు.

కంటోన్మెంట్‌లో బీజేపీదే గెలుపు

కంటోన్మెంట్: బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఎన్ని ప్రయత్నాలు చేసినా రాష్ట్రంలో ఏర్పడేది బీజేపీ ప్రభుత్వమేనని సీనియర్ నేత బి.తులసిరామ్ విజయ్ కుమార్ అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భానుక మల్లికార్జున్‌తో కలిసి ఆరోవార్డు నందమూరి నగర్‌లో ఇంటింటికీ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ.. నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి వచ్చే ఎన్నికల్లో బీజేపీ గెలుపునకు కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో అవినీతి లేకుండా సమర్థవంతమైన పరిపాలన జరగాలంటే ఒక్క బీజేపీతోనే సాధ్యమన్నారు. ప్రచారంలో అజయ్ కుమార్, ప్రతీక్ జైన్, నరేందర్, జి. సంతోష్



ఆరోవార్డులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీజేపీ నేతలు

రెడ్డి, సాయి ప్రసాద్, సంజయ్, శ్రీకాంత్, దశరథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాం

సనత్‌నగర్: గత పాలకులు పట్టించుకోని దీర్ఘకాలిక సమస్యలను సైతం తాను పరిష్కరించామని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం జరిగిన బేగంపేట డివిజన్ పార్టీ బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశం ఆయన మాట్లాడారు. బేగంపేట శ్యాంలాల్ బిల్డింగ్ ప్రాంతంలోని శ్మశానవాటికలో ఎలాంటి సౌకర్యాలు లేక మహిళలు నానా ఇక్కట్లకు గురయ్యే ఘటనలు తనను కలిచివేసిందన్నారు. ఆ తర్వాత హెచ్‌పీఎస్ ఆధీనంలో బేగంపేట ధనియాలగుట్ట శ్మశానవాటిక స్థలం కోసం తాను ముందుండి నిలబడి సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ తర్వాత దాదాపు రూ.10 కోట్ల వ్యయంతో శ్మశానవాటికను రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి చేసినట్లు చేశామన్నారు. అన్ని ప్రాంతాల్లో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణంతో పాటు రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి పైప్‌లైన్ల పనులను పూర్తిస్థాయిలో చేపట్టామన్నారు. బేగంపేట ప్రాంతంలో తాను 100 సార్లు పర్యటించి ఉంటానని, ఎంపీగా గెలుపొందిన రేవంత్‌రెడ్డి ఎన్నిసార్లు పర్యటించారో చెప్పాలన్నారు. ఈ



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే కృష్ణారావు

సమావేశంలో కార్పొరేటర్ మహేశ్వరిశ్రీహరి, నాయకులు శ్రీహరి, సురేష్‌యాదవ్, డీవీ నరేందర్‌రావు, రాజయ్య, రఘునాథ్, సత్యనారాయణ, పాండు పాల్గొన్నారు. బేగంపేట డివిజన్‌కు చెందిన బీజేపీ మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షుడు అమరం శ్రీనివాస్‌రెడ్డి తన అనుచరులతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. రాకేష్, యాదగిరి, మోహన్, బబ్లూ, కిరణ్, సాయిగౌడ్, నరేష్‌గౌడ్, యువరాజ్, సత్యనారాయణ, రవి, జగదీష్, చిన్నా పార్టీలో చేరారు.

గద్దర్ కూతురును గెలిపించుకుందాం



సర్వే సత్యనారాయణను కలిసిన వెన్నెల

కంటోన్మెంట్: ప్రజాగాయకుడు గద్దర్ కుమార్తెను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉందని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ అన్నారు. కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి జీవీ వెన్నెల ఆదివారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి మద్దతు కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సర్వే సత్యనారాయణ మాట్లాడారు. అన్యాయాలకు గురైన అట్టడుగు వర్గాలకు అండగా నిలబడిన చరిత్ర గద్దర్‌ది అని ఓ దశలో ప్రభుత్వాలు సైతం ఆయనకు భయపడేవన్నారు. అంతటి మహనీయుడి కుటుంబ సభ్యురాలు రాజకీయాల్లో రావడం అభినందనీయమన్నారు. అసమర్థులు కాంగ్రెస్ టికెట్ తీసుకుంటారేమోనన్న ఆందోళనతోనే తాను కంటోన్మెంట్ అభ్యర్థిత్వానికి దరఖాస్తు చేసుకున్నానని అన్నారు. వెన్నెలకు సంపూర్ణ సహకారం అందించి గెలుపు కోసం ప్రయత్నిస్తా అన్నారు.తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి కంటోన్మెంట్‌లో కాంగ్రెస్ గెలుపును కానుకగా ఇవ్వాలన్నారు.

● కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించిన అనంతరం తొలిసారిగా వెన్నెల పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి వెన్నెలకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యుడు జి.విఠల్ రెడ్డి, పార్టీ సీనియర్ నేత అమరేందర్ రెడ్డి తదితరులను కలిసి తన గెలుపునకు కృషి చేయాలని కోరారు.

కాంగ్రెస్ బైక్‌ర్యాలీ

అమీర్‌పేట: రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని సనత్‌నగర్ నియోజకవర్గ అభ్యర్థి కోట నీలిమ అన్నారు.ఆదివారం అమీర్‌పేటలో సత్యం థియేటర్ చౌరస్తా నుంచి బైక్ ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందనే నమ్మకంతో ఇతర పార్టీలకు చెందిన వారు కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు.

లాలాపేటలో బీజేపీ ప్రచారం

లాలాపేట: తార్నాక డివిజన్ లాలాపేటలో ఆదివారం బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమన్నారు. ప్రచారంలో రాముపర్మ, మేకల సారంగపాణి, గణేష్ ముదిరాజ్, వీరన్న, పోచయ్య యాదవ్, ప్రకాష్‌గౌడ్, శివరెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఆటోడ్రైవర్ మృతి

అడ్డగుట్ట: రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి చెందిన ఘటన తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ దయాకర్ వివరాల ప్రకారం.. తుకారాంగేట్ సాయి నగర్‌కు చెందిన శివ (29) ఆటోడ్రైవర్. ఆదివారం మధ్యాహ్నం తుకారాంగేట్ నుంచి షెనాయ్ నర్సింగ్ హోమ్ హాస్పిటల్ వైపు వెళ్తూ ముందున్న వాహనాన్ని ఓవర్‌టెక్ చేయబోయాడు. ఎదురుగా మరో ఆటో వస్తుండడంతో ఒక్కసారిగా ఆటోను పక్కకు తిప్పడంతో అక్కడున్న చెట్టుకు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. ఎదురుగా వచ్చిన ఆటోలోని ప్రయాణికులకు కూడా గాయాలయ్యాయి.

అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌ను ఆశీర్వదించండి

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

పద్మారావునగర్: అభివృద్ధి కోసం వచ్చే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని మంత్రి, బీఆర్ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. జీరా గుజరాతీ సేవా మండల్‌లో ఆదివారం జైన్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన దసరా సమ్మేళనంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. దేశంలో అనేక ప్రాంతాలకు చెందిన ప్రజలు హైదరాబాద్‌లో హాయిగా జీవించడానికి, వ్యాపార కార్యకలాపాలు కొనసాగించడానికి ఎంతో అనువైన ప్రాంతంగా తీర్చిదిద్దామన్నారు. రాష్ట్రంలో జైన్, గుజరాతీ, రాజస్తానీ, మహేశ్వరి తాడిత సమాజ్‌ల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో చేయూతనిస్తున్నదని గుర్తు చేశారు. జైన్ సమాజ్‌కు చెందిన హిమాన్షు బాఫ్నాను మైనార్టీ కమిషన్ సభ్యుడిగా నియమించిందన్నారు. అదే విధంగా ఉప్పల్ భగాయత్‌లో ఆత్మగౌరవ భవనం నిర్మాణం కోసం ప్రభుత్వం భూమిని కేటాయించినట్లు తెలిపారు. గుజరాతీ సమాజ్‌కు కూడా స్థలం కేటాయించే విధంగా తాను బాధ్యత తీసుకుంటానన్నారు. ప్రకాష్ వోరా, మయంగ్, జస్మత్‌పటేల్, ఉత్తమ్ కుమార్ సింగ్, రాజ్ పురోహిత్, జనక్, జష్, చైన్ సింగ్, గులాబ్ సింగ్, మోహతా పాల్గొన్నారు.

విశ్వనగరంగా హైదరాబాద్.

బన్సీలాల్‌పేట్: రాష్ట్రం ఏర్పడిన తర్వాతే హైదరాబాద్ విశ్వనగరంగా విరాజిల్లుతున్నదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం బన్సీలాల్‌పేట్ డివిజన్ జయలక్ష్మీ టవర్స్‌లో పలు అపార్టు



మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్

మెంట్స్ వాసులతో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నగరంలో రాకపోకలకు అనువైన రోడ్లు, ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి నూతన ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణం, పెద్ద ఎత్తున సీసీ కెమెరాల ఏర్పాటు, శాంతి భద్రతల పరిరక్షణ వంటి అనేక కార్యక్రమాలను చేపట్టిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. కార్పొరేటర్ కె. హేమలత, పవన్‌కుమార్ గౌడ్, రాజేష్ గౌడ్, గిరిధర్, దేవేందర్, పద్మజ, డాక్టర్ గాయత్రి, అర్జున అవార్డు గ్రహీత శోభ, రామలింగేశ్వరరావు, అశోక్‌కుమార్, అనిల్, వెంకటేష్, ఏసూరి మహేష్, వెంకటేషన్, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.



మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన అల్లావుద్దీన్‌కోఠి యువకులు

బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి..

సనత్‌నగర్: నియోజకవర్గంలో తొమ్మిదిన్నర ఏళ్లలో ఎనలేని అభివృద్ధి చేయడం జరిగిందని, ఓటు అడిగే హక్కు తమకు మాత్రమే ఉందనితలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. వెస్ట్‌మారేడ్‌పల్లిలోని తన నివాసం వద్ద సనత్‌నగర్, బేగంపేటలకు చెందిన పలువురు ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా అల్లావుద్దీన్ కోఠివాసులకు ఇళ్ల పట్టాలు పంపిణీ జరగలేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పట్టాలు పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా రేషన్ సామగ్రి కోసం దూర ప్రాంతానికి వెళ్ళి తెచ్చుకునే వారని తాము వచ్చిన వెంటనే తమ బస్తీలోనే రేషన్ ఇచ్చే ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కొలను బాల్‌రెడ్డి, కరుణాకర్ రెడ్డి, రిజ్వానా, మాలన్‌బేగం, ఇబ్రహీం, నహీం తదితరులు పాల్గొన్నారు.

◆ వడ్డెరబస్తీ, సింధికాలనీలకు చెందిన పలువురు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. బేగంపేట నాలాను రూ.45 కోట్ల వ్యయంతో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశామని, దీంతో బ్రాహ్మణవాడీ, వడ్డెరబస్తీ తదితర ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న వరద ముంపు సమస్యను శాశ్వతంగా పరిష్కరించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాని, దీపక్‌లాల్, రఫీ, కరణ్, నవీన్ పాల్గొన్నారు.